**ఆంధ్రజ్యోతి ప్రతినిధి, బెంగళూరు:** బెంగళూరు ప్రధాన కేంద్రంగా పనిచేస్తు న్న హెల్త్‌కేర్ ఉత్పత్తుల సంస్థ మెడిక్విప్‌చే ఆక్సిజన్ కాన్సెన్‌ట్రేటర్ పరికరాలను ఎ ంమార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ సందర్భంగా కంపెనీ సహ సంస్థాపకుడు సుహాస్ సుధాకరన్ మీడియాతో మాట్లాడారు. ఆక్సిజన్‌ను రోగి అవసరాలకు తగ్గట్టు అందిం చాల్సి ఉంటుందని ఒకవేళ హెచ్చుతగ్గులైతే సమస్య ఏర్పడుతుందన్నారు. ఈ దిశలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతన పరికరాలను సిద్ధం చేశామన్నారు. ప్ర పంచ ఆరోగ్యసంస్థ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా ఇవి రూపొందాయన్నారు.